RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 142 పేజీలు - 08 ఆదివారం 19 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యింది

**తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య**

**పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు**

**ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు**

**రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు**

**జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ పరిశీలన**



**తొలి అక్షరం/జగిత్యాల, ఏప్రిల్ 18 :** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ మిగతా2లో...

## దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా...

**2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ**

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి**

**డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు మిగతా 2లో...

## 20నుంచి 26 వరకు వెల్ఫేర్ వీక్

**కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 18 :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'వెల్ఫేర్ వీక్' నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు తీరుపై ఆయన శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈసందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును మిగతా2లో...



## రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

**20న కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్**



## పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**అధికారులతో సమావేశంలో అస్వస్థతకు గురైన పవన్**

**వారం నుంచి పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన**

**పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వెల్లడి**

**పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ప్రకటన**

**తొలి అక్షరం/ అమరావతి ఏప్రిల్ 18:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం అధికారులతో సమావేశంలో మిగతా 2లో...

## హర్మ్యూజ్‌పై మళ్లీ పీటముడి

**మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన**

**తొలి అక్షరం/టెహ్రాన్, ఏప్రిల్ 18 :**



పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగు తుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు మిగతా 2లో...

## జర్నలిస్టులు ఉగ్రవాదులా?

**టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ**


**జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్**

**తొలి అక్షరం/అమరావతి ఏప్రిల్ 18 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. 2లో...



## పాత బిల్లునే అమలు చేయండి

**● మహిళా రిజర్వేషన్‌పై ప్రతిపక్షాల డిమాండ్ ● ప్రధాని మోడీకి లేఖ రాయాలని నిర్ణయం**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ ఏప్రిల్ 18:** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన ప్రతిపక్షాలు ప్రధాని మోడీకి లేఖ రాయాలని నిర్ణయించాయి. గతంలో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పాత బిల్లును అమలు చేయాలనే డిమాండ్‌కు సిద్ధమయ్యాయి. పార్లమెంటులో సీట్ల పెంపుతో సంబంధం లేకుండా తక్షణమే పాత మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కలిసి ఇప్పటికే ఇండీ కూటమిగా ఏర్పడిన విషయం విదితమే. ప్రతిపక్ష నేతలంతా కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యవహారంలో కేంద్ర వైఖరిని తప్పుబడుతున్నారు. కేంద్ర తప్పిదాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో అన్ని పార్టీలూ కలిసి ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా పలు చోట్ల ప్రెస్ మీట్ నిర్వహించి కేంద్ర వైఖరిని ఎండగట్టడంతోపాటు బిల్లును అమలులోకి తేవాలని డిమాండ్ చేయబోతున్నాయి. అలాగే, రిజర్వేషన్ బిల్లు పేరుతో బీజేపీ భారతీయ రాజకీయ చిత్రాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శిస్తున్నాయి. సీట్ల పెంపుతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లలోనే 33 శాతం మహిళా కోటా అమలు చేయాలని కోరుతున్నాయి. సీట్ల పెంపు ద్వారా రాజకీయ సమతుల్యత దెబ్బతింటుందని, రిజర్వేషన్ పాలసీ ఉద్దేశమే మారిపోతుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతు న్నాయి. సభలో కొత్త రిజర్వేషన్ బిల్లు ఓడిపోవడంతో పాత బిల్లుపై పట్టుబట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. లోక్‌సభలో శుక్రవారం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓడిపోయిన సంగతి తెలిసిందే. 2029 ఎన్నికల్లో లోక్‌సభలో మహిళా కోటా అమలుకు అనుగుణంగా, 2011 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభలో సీట్ల సంఖ్యను 543 నుంచి 816కు పెంచుతూ డీలిమిటేషన్ బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లుకు సభలో 298 ఓట్లు అనుకూలంగా, 230 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. కావాల్సిన ఓట్ల సంఖ్య 352. దీంతో బిల్లు 54 ఓట్ల తేడాతో వీగిపోయింది. దీంతో మహిళా కోటాకు మళ్లీ అడ్డంకి ఏర్పడినట్టయ్యింది.

## విపక్షాలు జీవితాంతం చింతిస్తాయి

**విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయం మోదీ**

**మహిళలకు విపక్షాలు వ్యతిరేకం**

**బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి**

**ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి**

**కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన**

**కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు**

**13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:**

మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం మిగతా 2లో...



# మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం

- మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్
- ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది
- నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన
- ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం



తొలి అక్షరం/నిడదవోలు,ఏప్రిల్ 18 : మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని అన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయీ హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు.

# దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా..

మొదటిపేజీ తరువాయి .

మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకోవాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యింది

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో



కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 18: తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ది చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది.

# విపక్షాలు జీవితాంతం చింతిస్తాయి

మొదటిపేజీ తరువాయి

చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

మొదటిపేజీ తరువాయి

ఉండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత వైద్యుల సూచన మేరకు శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను కూడా పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలతో పాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు. రిపోర్టులను సమీక్షించిన వైద్యులు, శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించి విజయవంతంగా పూర్తి చేశారు. వారం నుంచి పది రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత పవన్ కల్యాణ్ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి గణనీయమైన సమయం పడుతుందని, దీర్ఘకాలికంగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వివరాలను జనసేన అధ్యక్షుడి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు.కాగా, పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించినట్టు తెలుస్తోంది.

# హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టులన్నీ అబద్ధాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా-ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మూజ్‌ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పుకొచ్చారు. బుధవారంలోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయన అన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

# జర్నలిస్టులు ఉగ్రవాదులా?

(మొదటిపేజీ తరువాయి)


ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు.సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు.గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. కానీ, వాస్తవాలు మాట్లాడితే మీకు ఎందుకు అంత ఉలుకు?" అని ప్రశ్నించారు.

# 20నుంచి 26 వరకు వెల్ఫేర్ వీక్

(మొదటిపేజీ తరువాయి)

క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఘోష్ సూచించారు. ప్రజాప్రతినిధు లను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, సిహెచ్. ప్రియాంక, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.


# తారెత్తిస్తున్న ఎండలు..
# కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 18:రాష్ట్రవ్యాప్తంగా ఎండలు తారెత్తిస్తున్నాయి. శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఉండపల్లిలో 44.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.వచ్చే మూడ్రోజుల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఆదివారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, సోమవారం పలు జిల్లాల్లో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశమున్నదని వెల్లడించింది.

# డాక్టర్ బి.కిరణ్ నాయక్‌కు తొర్రూర్ డాక్టర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**● డిసిసి జిల్లా చైర్మన్ డాక్టర్స్ సెల్ మరియు మెడికల్ వింగ్‌గా ఎన్నికైనందుకు అభినందనలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 18:** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి డాక్టర్స్ సెల్ మరియు మెడికల్ అండ్ హెల్త్ వింగ్ జిల్లా చైర్మన్‌గా నూతనంగా నియమితులైన డాక్టర్ బి. కిరణ్ నాయక్ ని తొర్రూర్ డాక్టర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శు క్రవారం తొర్రూర్ పట్టణంలోని సంప్రదాయ ఫంక్షన్ హాల్‌లో ఈ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో డాక్టర్స్ ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ. డాక్టర్ కిరణ్ నాయక్ జిల్లా స్థాయి బాధ్యతలు చేపట్టడం సంతోషదాయకమని అన్నారు. జిల్లాలోని వైద్యులకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోనూ, వైద్య రంగ బలోపేతానికి ఆయన తన వంతు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రామనరసయ్య, డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ మురళీధర్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ నరసింహ, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ నాగనంద్ మరియు ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆకట్టుకున్న ఎడ్యూ ఫెస్ట్








**తొలి అక్షరం/ మేడిపల్లి /ఏప్రిల్ 19:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కిరణ్ ఇంటర్ నేషనల్ స్కూల్లో నిర్వహించిన ఎడ్యూ ఫెస్ట్ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది.. ఈ ఫెస్టులో భాగంగా విద్యార్థులు రకరకాల వంటకాల ను తయారు చేసి స్టాల్స్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు తయారు చేసిన క్రీడా మైదనాల నమూనాలు, వాహనాలు, ఏ ఐ ఆధారిత ఉత్పత్తుల నమూనాలు సంగీత కచేరీలు వంటి ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనలు పాల్గొన్నారు. క్రికెట్ బ్యాడ్మింటన్ హాకీ వాలీబాల్ ఫుట్బాల్ అథ్లెటిక్స్ బాస్కెట్బాల్ వంటి క్రీడా మైదానాల నమూనాలను ప్రదర్శించారు. అష్టాచమ్మ, వైకుంఠపాలి, వామన గుంటలు, చార్ పల్లి, మేకాపులి, వంటి క్రీడలను సైతం ప్రదర్శించారు. కిరణ్ ఇంటర్ నేషనల్ స్కూల్లో చదివే పిల్లలకు నాణ్యమైన విద్యను అందిచడంతో పాటు, వారికి అన్ని రకాల సామాజిక అంశాలపై అవగాహన కల్పించి వారి బంగారు భవితకు బాటలు వేయడమే లక్షంగా తాము పని చేస్తామని పాఠశాల ఎండీ రితేష్, ప్రిన్సిపాల్ కస్తూరి తెలిపారు. ఇటీవల విడుదలైన పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా సన్మానించారు.

# పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేసవి సెలవుల నుంచే ప్రారంభం

**● నైస్ అకాడమీ సమ్మర్ అడ్మిషన్లు ప్రారంభం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తుకు బలమైన విద్యా పునాది అవసరం. షాద్‌నగర్‌లోని నైస్ అకాడమీ సమగ్ర విద్యను అందించి తల్లిదండ్రుల విశ్వాసాన్ని పొందుతోంది. ప్రతి పిల్లలో ఉన్న ప్రతిభను వెలికితీసి, సమాజానికి ఉపయోగపడే వారిగా తీర్చిదిద్దడం ఇక్కడి లక్ష్యం. వేసవి సెలవుల్లో మ్యాథమెటిక్స్, సైన్స్, ఇంగ్లీష్ గ్రామర్, చెస్, కరాటే, డాన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, 15 సైన్స్ ప్రాజెక్టులు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, రీడింగ్, రైటింగ్, ఇండోర్ గేమ్స్, ప్రాక్టికల్ లెర్నింగ్, క్రియేటివిటీపై అనుభవజ్ఞుల అధ్యాపకుల చేత ప్రత్యేక శిక్షణ. యాజమాన్యం ప్రకారం, విలువలతో కూడిన ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులు చదవడమే కాకుండా ఆలోచించడం, సృష్టించడం, నాయకత్వం వహించడం నేర్చుకుంటారు. ఉత్తమ విద్య కోరుకునే తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని పొందాలని సూచన. అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. వివరాలకు: 8919330770, 7075335900.

# 22న పట్టుబడిన వాహనాల వేలం: తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 18:** గుడుంబా సంబంధిత కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 22న వేలం వేయనన్నట్లు తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపారు. తొర్రూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలను ఈనెల 22(బుధవారం) ఉదయం 8 గంటలకు వేలం వేస్తామని తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు ఆదేశానుసారం సహాయ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా సూపరింటెండెంట్ సమక్షంలో వేలం వేస్తామని సీఐ బి. అశోక్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగే ఈ బహిరంగ వేలంలో ఆసక్తి కలవారు ముందస్తుగా 50 శాతం ధరావత్తు చెల్లించి అర్హత కలిగిన గుర్తింపు పత్రాలతో వేలంలో పాల్గొనవచ్చునని వెల్లడించారు.

# నర్సయ్య మృతి పట్ల మాజీ ఎంపీ కవిత మాలోత్ సంతాపం

**● చెట్లముప్పారంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భరాస జిల్లా అధ్యక్షురాలు ● పార్టీ శ్రేణులతో కలిసి నర్సయ్య చిత్రపటానికి నివాళులు**




**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 17:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చెట్లముప్పారం గ్రామానికి చెందిన యాదవ్ సంఘం పెద్ద గొల్ల లిమార్గం నర్సయ్యలి మృతి పట్ల భరాస జిల్లా అధ్యక్షురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు లికవిత మాలోత్‌లి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆమె చెట్లముప్పారం గ్రామానికి చేరుకుని, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి, మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య మరణం ఆ కుటుంబానికి మాత్రమే కాకుండా, గ్రామానికి కూడా పెద్ద లోటని.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సర్పంచ్ రాయలి భవాని శేఖర్, గ్రామ అధ్యక్షుడు నామాల మహేష్, ఉపసర్పంచ్ మల్లం ఐలయ్య, నాయకులు కారుపోతుల సుమన్, దర్శనం బిక్షం, రాయిలీ ఉప్పలయ్య, వార్డు సభ్యులు కట్ల అనిల్, తాడబోయిన లింగయ్య, సీనియర్ నాయకులు లక్ష్మీనరసింహ, కట్టమళ్ళు, శ్రీనివాస్, బానోత్ రాజు, యుగంధర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ చెందిన విద్యార్థి భవీన్ రాథోడ్ అవంతి ఫౌండేషన్‌కు ఎంపిక

**● 10వ తరగతి సీబీఎస్ఈ పరీక్షల్లో 94 శాతం మార్కులు సాధించిన భవీన్‌కి అభినందనలు**

**● అభినందించిన వారి తల్లిదండ్రులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** షాద్ నగర్ పట్టణంలోని , రాఘవేంద్ర కాలనీకి చెందిన . కే రవికుమార్, సుమిత్ర తల్లితండ్రుల కుమారుడు కె. భవీన్ రాథోడ్ అనే విద్యార్థి వట్టెం నవోదయ పాఠశాలలో చదువుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన అవంతి ఫౌండేషన్ (కొట్టాయం, కేరళ) దక్షిణ పరీక్షకు హాజరై, రాష్ట్ర స్థాయిలో ఎంపికగా విజయం సాధించాడు. ఈ ఫౌండేషన్ నవోదయ విద్యార్థులైన పేద కుటుంబాల విద్యార్థులకు జెఈఈ , ఎంసెట్ , నీట్ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తోంది. అదేవిదంగా ఇటీవల వచ్చిన 10వ తరగతి సీబీఎస్ఈ పరీక్షల్లో 94 శాతం మార్కులు సాధించిన భవీన్ ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# జనగణన నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులు

**● తొర్రూరు తహసీల్దార్ జి. శ్రీనివాస్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 18:** రాబోయే జనగణన కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించేందుకు జనగణన బృందానికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తొర్రూరు తహసీల్దార్ జి. శ్రీనివాస్ తెలిపారు. శనివారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశిక్షణ షెడ్యూల్ రెండో విడతలో భాగంగా రెండో బ్యాచ్‌కు ఈ నెల 18, 20, 21 తేదీల్లో శిక్షణ ఉంటుంది. తదుపరి తరగతులు: మిగిలిన వారికి ఈ నెల 23, 24, 25 తేదీల్లో ప్రభుత్వ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో జనగణన నిర్వహించే ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జనగణన సిబ్బంది మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహాధర్నా



**తొలి అక్షరం/వలిగొండ ఏప్రిల్ 18:** మహిళా బిల్లు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల ద్వంద్వ విధానాలను అవలంబిస్తుందని, అందుకు నిదర్శనమే నిన్న జరిగిన బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన తీరు అర్థం అర్థమవుతుందని వారు ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, జిల్లాలో, మండలంలో, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలను అడ్డుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు గౌరవించే కనీస మర్యాద కూడా లేదని వారు మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, తానేష, రాస వెంకట్ నరసింహ, రామ నర్సు, నాగయ్య, ఆనంద్, పద్మా రెడ్డి, మండల మహిళా నాయకులు అండాలు, అనిత, మండల పదాధికారులు నాగరాజు, అమరేందర్, రంజిత్ రెడ్డి, లింగస్వామి, దయాకర్, వార్డ్ మెంబర్ అరుణ్, మండల నాయకులు మహేష్, మత్స్యగిరి, జంగయ్య, వెంకటేశం, రవి, శేఖర్, రాజేశ్వర చారి, లింగస్వామి, సురేష్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఠాగూర్ పాఠశాల విద్యార్థిని అన్విక సైనిక్ స్కూల్ కి ఎంపికై

**● విద్యార్థిని అన్వికను సన్మానించి అభినందిస్తున్న నైస్ ట్యూషన్ అకాడమీ మేనేజ్మెంట్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** షాద్ నగర్ పట్టణంలోని నైస్ టూషన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని అన్విక సైనిక్ స్కూలు ఎంపిక అయింది. షాద్ నగర్ రాఘవేందర్ కాలనీలోని ఠాగూర్ పాఠశాలలో చదువుతున్న అన్విక సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు హాజరయింది. ఇందులో ఉత్తీర్ణత సాధించిన ఆమె సైనిక్ స్కూల్లో ప్రవేశానికి అర్హ తను సాధించింది. శుక్రవారం నైస్ ట్యూషన్ అకా డమీ మేనేజ్మెంట్ రవిప్రకాష్, మహ్మద్ రఫీ, తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ విద్యార్థిని అన్వి కను శాలువాతో సన్మానించి అభినందించారు.

# జాగృతి గూటికి ఐలమ్మ వారసులు: కవిత సమక్షంలో చేరిన పద్మ, జ్యోతి!

**నిజాం నిరంకుశత్వంపై పోరాడిన ఐలమ్మ స్ఫూర్తితోనే కవితక్క అడుగులు.**

**పేదల పక్షాన నిలిచే 'జాగృతి'కి అండగా ఉంటామన్న వారసుల ప్రకటన.**

**నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన చేరిక కార్యక్రమం.**







**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 18:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి లిచాకలి ఐలమ్మ వారసులులి తెలంగాణ జాగృతి తీర్థం పుచ్చుకున్నారు. ఇనుగుర్తి మండలం, ఇనుగుర్తి గ్రామానికి చెందిన చాకలి ఐలమ్మ మనవరాళ్లు లిసట్ల పద్మ మరియు వారి సోదరి జ్యోతిలి శనివారం జాగృతి కేంద్ర కార్యాలయంలో అధికారికంగా చేరారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి లిడాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్లి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, జాగృతి అధ్యక్షురాలు లికల్వకుంట్ల కవితలి వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. **అక్క పోరాట పటిమ చూసే ఈ నిర్ణయం:** ఈ సందర్భంగా పద్మ, జ్యోతి మాట్లాడుతూ.. ఇటీవల వెలుగుమట్ల ప్రాంతంలో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేసినప్పుడు, బాధితుల పక్షాన నిలబడి కవితక్క చేసిన పోరాటం తమను ఎంతగానో ప్రభావితం చేసిందని తెలిపారు "నాడు మా అమ్మమ్మ చాకలి ఐలమ్మ భూస్వాములకు, రజాకారులకు వ్యతిరేకంగా ఏ విధంగానైతే ఎదిరించి నిలబడిందో.. నేడు పేదల హక్కుల కోసం కవితక్క కూడా అదే ధైర్యంతో ప్రభుత్వంపై పోరాడుతున్నారు. అందుకే ఆమెకు అండగా ఉండాలని, జాగృతిలో భాగస్వాములం కావాలని నిర్ణయించుకున్నాం" అని వారు స్పష్టం చేశారు. **వారసత్వ స్ఫూర్తికి గౌరవం:** తెలంగాణ అస్థిత్వానికి, పోరాట పటిమకు ప్రతీక అయిన ఐలమ్మ కుటుంబ సభ్యులు తమతో కలిసి నడవటం జాగృతికి మరింత బలాన్నిస్తుందని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఐలమ్మ వారసులకు ఘనస్వాగతం పలికారు.

# పెద్దతాండను కుదిపేసిన విషాదం లావుద్య దేశాయి మృతి, కవిత మాలోత్ సంతాప పరామర్శ

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత మాలోత్ కుటుంబానికి ధైర్యం
- స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని ఓదార్చిన నేతలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 17:** మహాబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం పెద్దతాండకు చెందిన సీనియర్ నాయకుడు, ఆరో వార్డ్ మెంబర్ శంకర్ తండ్రి లావుద్య దేశాయి మరణం పట్ల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహాబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు కవిత మాలోత్ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారి వెంట పెద్దతాండ మాజీ సర్పంచ్ రాజు,చెట్ల ముప్పారం సర్పంచ్ రాయలి భవాని శేఖర్, పార్టీ అధ్యక్షుడు లచ్చిరాం, రెండో వార్డ్ సభ్యుడు సంతోష్, పార్టీ నాయకులు రమేష్, జ్యోతి, బిక్షం, అనిల్, రవి, చక్రు, కారుపోతుల సుమన్ గౌడ్, మహేష్, బిక్షపతి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట.. రైతన్న కంట కన్నీరు!కళ్ళాల్లోనే పసిడి రాశి.. అధికారుల నిర్లక్ష్యానికి కర్షక లోకం బలి

**చిన్నముప్పారంలో కొనుగోలు కేంద్రం లేక ఆగ్రహించిన అన్నదాత.**

**జిల్లాలోనే పెద్ద కేంద్రమని పేరు.. అనుమతిలో ఎందుకీ జాప్యం?**

**దళారుల చెరలో చిక్కుతున్న రైతు.. తక్షణమే కేంద్రం ప్రారంభించాలని గర్జన.**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, ఏప్రిల్ 16:** అది ఆరుగాలం స్వేదాన్ని చిందించి పండించిన పసిడి రాశి.. కానీ ఆ రైతు కళ్ళల్లో నేడు ఆనందం లేదు. నెల రోజులుగా ఆకాశం వైపు చూస్తూ, ఎప్పుడు ప్రభుత్వం కనికరిస్తుందా అని ఎదురుచూసిన కళ్లు నేడు నిప్పులు చెరుగుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలో లిమొక్కజొన్నలి రైతుల సహనం నశించింది. తమ గ్రామంలో తక్షణమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు రైతులు చేపట్టిన ఆందోళన ఒక మహా గర్జనలా సాగింది. **వివక్ష ఎందుకు? మా గ్రామం ఏం పాపం చేసింది?** చిన్నముప్పారం గ్రామంలో సుమారు లి2,250 ఎకరాల్లోలి మొక్కజొన్న సాగు చేశారు. జిల్లాలోనే అత్యధిక దిగుబడి వచ్చే కేంద్రాల్లో ఇది అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, ఇతర మండలాల్లో రెండు మూడు కేంద్రాలు ప్రారంభించిన అధికారులు చిన్నముప్పారం వైపు కన్నెత్తి చూడకపోవడంపై రైతులు మండిపడ్డారు. "మా కష్టం పాలకులకు పట్టదా? మా పంటకు విలువే లేదా?" అంటూ అధికారులను నిలదీశారు. **దళారుల గద్దె.. రైతన్న చెంతకు కరువు!** ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లేకపోవడాన్ని ఆసరాగా చేసుకున్న దళారులు, గద్దల్లా రైతులపై పడుతున్నారు. గిట్టుబాటు ధర రాక, అప్పుల బాధ తాళలేక, పంటను నిల్వ ఉంచే సదుపాయం లేక రైతులు దళారులు అడిగిన కారుచౌక ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. పండించిన పంట కళ్లముందే తక్కువ ధరకు అమ్ముతుంటే, ఆ అన్నదాతల ఆవేదన వర్ణనాతీ తంగా ఉంది. మార్కెటింగ్ శాఖ నుంచి తక్షణమే ఆదేశాలు రావాలని, కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ లిరాయిలి భవాని శేఖర్, ఉపసర్పంచ్ లిలిమల్లం ఐలయ్యలి నేతృత్వంలో రైతులు భీష్మించారు. హామీ లభించే వరకు కదిలేది లేదని తెగేసి చెప్పారు. ఈ పోరాటంలో వార్డు సభ్యులు కట్ల అనిల్, ఆది చందు, కారుపోతుల సుమన్, చిన్నాల కట్టమల్లు, కామినేని బాలరాజు, గుండు వేణు, ఆది చందర్ రావు, కాలేరు శ్రీనివాస్, శాల్వ వెంకటేష్, నర్రా చంద్రయ్య, జక్కుల లింగయ్య, నర్ర సునీల్, కట్ల అయిలు, బానోత్ సుమన్, రాములు, వెంకన్న, శ్రీనులతో పాటు మహిళా రైతులు హైమ, సాలమ్మ, లక్ష్మి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మంచి అవకాశం సంసద్ ఖేలో

- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని

**కలిగిస్తాయని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** షాద్ నగర్ నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన సంసద్ ఖేలో వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమం ఈశ్వర్ కాలనీ గ్రౌండ్‌లో ఘనంగా జరిగింది. చెవుల భాస్కర్ వాలీబాల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, వంశీ కృష్ణ నియోజక వర్గ కో ఆర్డినేటర్ , ప్రవీణ్ (7వ వార్డ్ కౌన్సిలర్), ఈస్నాథ్ శ్రీనివాస్ హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీలలో షాద్నగర్ మున్సిపాలిటీ క్రీడాకారులు విజేతలుగా నిలవగా, కేశంపేట మండలం క్రీడాకారులు రన్నర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వాలీబాల్ వంటి జట్టు క్రీడలు గ్రామీణ యువతలో ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి, యువతను సానుకూల దిశగా నడిపిస్తాయని అన్నారు. సంసద్ ఖేలో వంటి వేదికలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే మంచి అవకాశాన్ని కల్పిస్తున్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం విజేతలకు కప్పులు, మెడల్స్ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, వడ్ల అరవింద్, భాస్కర్ చారి, మోహన్ రెడ్డి ,కుడుములు బాలరాజు,కుమ్మరి మహేష్,అనమోని కృష్ణ యాదవ్,మంగ విజయ్,శ్రీధర్ చారి తదితరులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గడప లోపలే కులం.. గడప దాటితే హిందువులం.

**హిందూ సమ్మేళన సమితి పిలుపు మేరకు**

**హిందూ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన హిందూ బంధువులు**

**ఆర్టీసీ కాలనీ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాంతం ధార్మిక శోభ**

**ముఖ్య వక్తలుగా పాల్గొన్న ఆధ్యాత్మికవేత్త డా" భాస్కరయోగి,శ్రీశ్రీశ్రీ స్వామి శివానందపురి మాతాజీ..**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** షాద్ నగర్ పట్టణంలోని (జగన్నాథ బస్తి)ఆర్టీసీ కాలనీ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం,గడప లోపలే కులం..గడప దాటితే హిందువులం.. కలిసికట్టుగా ముందుకు కదులుదాం.. హిందూ శక్తిని చాటుదాం. శనివారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమం ఆధ్యాంతం హిందూ ధర్మం ఉట్టిపడేలా కొనసాగింది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంట్లో సనాతన ధర్మం,సంస్కృతి పరిరక్షణ తదితర అంశాలపై చర్చించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గా వెల్లడించారు. 100 సంవత్సరాలుగా హిందువులలో ఆత్మవిశ్వాసం నింపి వారిని చైతన్యపథంలో నడపడం ద్వారా ఈ రోజున ఒక మహోజ్వల ఘట్టానికి చేరుకున్నామని అన్నారు. పెద్ద ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా యోగాంబికా తపోవనం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వామి శివానందపురి మాతాజీ,ఆధ్యాత్మికవేత్త డాక్టర్"భాస్కరయోగి హాజరై ఆధ్యాంతం తమా ప్రసంగంతో ఆకట్టుకున్నారూ. హిందువులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు ఆధ్యాంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన అధ్యక్షుడు ఎడ్ల ప్రభాకర్,కార్యదర్శి డా"వెంకట రమణ,కోశాధికారి వాడకట్టు విజయకుమార్. పట్టణ ప్రముఖులు బండారి రమేష్,నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మంచిరేవుల సాయి కృష్ణ,షాబాద్ విష్ణుమూర్తి,కమదనం సుధాకర్, గండు నారాయణ,నాగిళ్ల ప్రభాకర్, మఠం రాచయ్య,మేడిగ పెంటయ్య,బాల బ్రహ్మచారి, వాడకట్టు విజయకుమార్,టీచర్ వెంకట్ రెడ్డి,మల్చలం మురళి,కౌన్సిలర్లు అశోక్ కుమార్ ప్యాట,ఎస్పీ శివ,కొప్పునూరు ప్రవీణ్,బిఎస్ సుధీర్,పుర ప్రముఖులు వివిధ కాలనీల ప్రజలు మహిళలు యువకులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీఎన్జీవో షాద్ నగర్ తలూకా ఎన్నికల నిర్వహణ




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** షాద్ నగర్ తలూకాలోని పింఛనర్స్ భవన్లో , షాద్ నగర్ తాలుకా తెలంగాణ నాన్గజిరేడ్ ఆఫీసర్స్ యూనియన్ ఎన్నికలు నిర్వహించడం జరిగినది. అధికారిగా ఈ ఎలక్షన్ ఎన్నికల అధికారిగా శ్రీ పాలు బాయ్ ఈశ్వర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా శ్రీ శ్రీనివాస్ , యశ్వంత్ గారు ,శ్రీ రంగయ్య , ఆనంద్ సింగ్ గారు పాల్గొనడం జరిగింది. సమావేశంలో షాద్నగర్ తాలూకాలో కొత్త టీఎన్జీవో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. షాద్ నగర్ తాలూకా టిఎన్జీవో ప్రెసిడెంట్ గా జె .శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్, జనరల్ సెక్రటరీ శ్రీహరి వీఆర్వో గారు, టీఎన్జీవో ముఖ్య సలహాదారుగా లైబ్రేరియన్ శ్రీనివాసరాజు , వైస్ ప్రెసిడెంట్ గా ఫార్మసిస్టు రాజశేఖర్ , ట్రెజరర్ గా మహేందర్ గౌడ్ , జాయింట్ సెక్రటరీగా డి విజయలక్ష్మి ఐసిడిఎస్, పబ్లిసిటీ సెక్రటరీగా ప్రసన్న లత సబ్ రిజిస్టర్ ఆఫీసర్ ఆఫీస్, ఈసీ నెంబర్ గా ఎస్ రజని మరియు మీ నరసింహ గారిని ఎన్నుకోవడం జరిగింది. వీరందరికీ ఎలక్షన్ ఆఫీసర్ ఈశ్వర్ గారు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. నామినేటెడ్ పోస్టుగా హరీష్ రాజు ని, చరణ్ నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీవో నూతన ప్రెసిడెంట్ జై.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలు జరిపించి ఎన్నిక నియమాక పత్రాలు అందించిన రంగారెడ్డి జిల్లా యూనియన్ నాయకులకు మరియు సెంట్రల్ యూనియన్ నాయకులకు మరియు స్థానిక ఉద్యోగ కుటుంబ సభ్యుల సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. టీఎన్జీవో ప్రెసిడెంట్గా టీఎన్జీవో ఉద్యోగుల సమస్యల సాధనలో నిరంతరంగా వెన్నంటి, కలసి పనిచేస్తానని జే శ్రీనివాసులు తెలియజేశారు.

# మన శరీరంలో కాలేయం అత్యంత కీలకమైన అవయవం

**బూర్గుల ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ కాలేయ దినోత్సవం**

**కాలేయ దినోత్సవం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ కే లలితాదేవి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవాలలో కాలేయం (లివర్ )ఒకటని ఇది శరీరంలో అనేక ముఖ్యమైన జీవక్రియలకు కేంద్ర బిందువుగా పనిచేస్తుందని, మనం తీసుకునే ఆహారము నీరు ఔషధాలు వంటి అన్ని పదార్థాలను శుద్ధి చేయడంలో కాలేయం ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఇది 500 పైగా ముఖ్యమైన విధులను నిర్వహిస్తుందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ కే లలితాదేవి అన్నారు.ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యమరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి ఫరూక్ నగర్ మండలం బూర్గుల ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ కాలేయ దినోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలేయానికి ప్రత్యేకంగా పునరుత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వలన తీవ్రమైన నష్టం కలగవచ్చని, ముఖ్యంగా కాలేయం దెబ్బతిన్న ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవడం వల్ల దీనిని నిశ్శబ్దహంతకుడు అని పిలుస్తారని తెలిపారు. ప్రస్తుతం కాలేయ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయని మద్యం సేవనం మాత్రమే కాకుండా అధిక కొవ్వు వున్న ఆహారము ,జంక్ ఫుడ్ , వ్యాయామం లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి కారణంగా "నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ " కేసులు కూడా ఘననీయంగా పెరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కే లలితా దేవి తెలిపారు.**మంచి అలవాట్లు....పటిష్టమైన కాలేయం** ప్రతిరోజు కనీసం 30 నుండి 45 నిమిషాలు వ్యాయామం చేయాలి , సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి , జంక్ ఫుడ్ అధిక కొవ్వు పదార్థాలు , చక్కెర పానీయాలు తగ్గించాలి. మద్యపానం పూర్తిగా నివారించాలి , తగినంత నీరు తాగాలి , ఏడాదికి ఒకసారి కాలేయ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి. హెపటైటిస్ బి వంటి వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి."మంచి అలవాట్లు -పటిష్టమైన కాలేయం"అని నినాదంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణంలో పౌరుల ఆరోగ్యమే కీలకమని, కాలేము మన శరీరంలోని నిశ్శబ్ద ఇంజన్ వంటిదని, అది ఎంత స్మూత్ గా రన్ అయితే, మన జీవితం అంతా కాలం సాఫీగా సాగుతుందని, ప్రపంచ కాలేయ దినోత్సవ సందర్భంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా శారీరక తమ చేస్తూ మన కాలేయాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేద్దాం. కాలేయ రక్షణ జీవన రక్ష అని గుర్తిద్దామని రంగారెడ్డి జిల్లా డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె శ్రీనివాసులు, బూర్గుల వైద్యాధికారి డాక్టర్ రఘురాం, డాక్టర్ జయప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటరమణి స్టాఫ్ నర్స్ సునీత ఫార్మసిస్ట్రా జశ్రీ, హెల్త్ అసిస్టెంట్ రెడ్డి నాయక్ ఏసి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం: ఎల్లుండి రైతుభరోసా నిధుల విడుదల..

**హర్షం వ్యక్తం చేసిన ఇనుగుర్తి ఓబీసీ మండల అధ్యక్షుడు మర్ద హరికృష్ణ**

**కాటారం సభలో 45.11 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 5,653 కోట్లు జమ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి**

**మాట తప్పని ప్రభుత్వం.. మడమ తిప్పని నాయకత్వం మర్ద హరికృష్ణ కొనియాడారు.**

**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 17:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతుభరోసా రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారు కావడం పట్ల ఇనుగుర్తి ఓబీసీ మండల అధ్యక్షుడు మర్ద హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 20న భూపాలపల్లి జిల్లా కాటారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మర్ద హరికృష్ణ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నదాతల పక్షపాతి అని మరోసారి నిరూపితమైంది. సాగు సమయంలో పెట్టుబడి కోసం రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, 1 నుండి 5 ఎకరాల లోపు ఉన్న 45.11 లక్షల మంది రైతులకు రూ. 5,653 కోట్లు విడుదల చేయడం గొప్ప విషయం. గత పదేళ్లుగా రైతులను వంచించిన వారికి ఈ నిధుల విడత చెంపపెట్టు లాంటిది" అని వ్యాఖ్యానించారు.పారదర్శక పాలన:పైసా లంచం లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోకి నగదు జమ కావడం రేవంత్ రెడ్డి మార్క్ పాలనకు నిదర్శనం.రైతు రుణమాఫీ:ఇప్పటికే రుణమాఫీతో రైతులను రుణ విముక్తులను చేసిన ప్రభుత్వం, ఇప్పుడు రైతుభరోసా ద్వారా కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. మండల రైతాంగం తరపున కృతజ్ఞతలు: ఇనుగుర్తి మండల పరిధిలోని రైతులకు ఈ నిధులు ఎంతో ఆసరాగా నిలుస్తాయని, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికి తాము అండగా ఉంటామని హరికృష్ణ గారు స్పష్టం చేశారు.అన్నదాతలకు భరోసా కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఇనుగుర్తి మండల ఓబీసీ విభాగం తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చొరవతో వీరన్న పేట్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో మంజూరు చేయించిన బోరులో సమృద్ధిగా నీరు**

**సంతోషం వ్యక్తం చేసిన వీరన్నపేట్ గ్రామస్తులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** జిల్లెడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని ప్రజల అవసరాలకు సరిపడిన నీరు లేక ఇబ్బంది పడుతున్నారని వేసవికాలంలో నీటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని బోరు వేయాల్సిందిగా వీరన్నపేట సర్పంచ్ మరియు గ్రామస్తులు సంప్రదించగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రజల త్రాగునీటి సమస్యకు తప్పకుండా బోరు వేయిస్తానని హామీ ఇవ్వడమే కాకుండా వెంటనే బోర్ బండిని గ్రామానికి పంపించడంతో వీరన్నపేట గ్రామ సర్పంచ్ కావలి సుమలత వెంకట్ రాములు,బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్థుల సమక్షంలో బోర్ పనులకు పూజ చేసి ప్రారంభించిన అనంతరం సమృద్ధిగా నీరు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వీరన్న పేట్ సర్పంచ్ మరియు గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ జడ్పీటీసీ సభ్యులు తనయుడు రామకృష్ణ,మహదేవపూర్ సర్పంచ్ బోదంపాటి అనూష రవీందర్ రెడ్డి,చిన్న ఉమేంత్యాల గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మీది గడ్డ బాబురావు,పద్మారం గ్రామ సర్పంచ్ మొహన చారి,వచ్య తండ మల్కాపహాడ్ గ్రామ సర్పంచ్ రవినాయక్,ముష్టి పల్లి గ్రామ సర్పంచ్ కన్న జంగయ్య,ఉత్తరాసి పల్లి గ్రామ సర్పంచ్ పూర్ర గీత నందు,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కోనేరు నర్సింరావు,మాజీ ఎంపీటీసీలు రాములు,పిట్ట రమేష్,మాజీ సింగల్ విండో డైరెక్టర్ నారాయణ గౌడ్,వీరన్న పేట్ గ్రామ ఉప సర్పంచ్ పరిగి శివకుమార్,కాసుల బాద్ గ్రామ ఉప సర్పంచ్ దిమా గణేష్,తుమ్మలపల్లి గ్రామ ఉప సర్పంచ్ శేఖర్,ఉత్తరాస్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ హలీం,వీరన్న పేట్ గ్రామ మాజీ సర్పంచ్ తనయుడు సలీం భాయ్,చింత కుంట మాజీ సర్పంచ్ హరి నాయక్,అయోధ్య పూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,చెరుకు పల్లి మాజి సర్పంచ్ ప్రేమ్ కుమార్,వీరన్న పేట గ్రామ వార్డు సభ్యులు..1వార్డు మెంబర్ తాంద్ర కవిత శివ, 2వ వార్డు మెంబెర్ మిద్దె మాధవి యాదగిరి, 3వ వార్డు యం ఎస్ నర్సింలు, 4వార్డు మెంబెర్ యండి సలీం, 6వ వార్డు మాసన సూచరిత సత్యం, 7వార్డు మెంబర్ కుమ్మరి శేఖర్,8వ వార్డు మెంబెర్ ఈ.అక్షయ సంజయ్ 9వార్డు మెంబర్ గావిండ్ల శేఖర్, బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యండి సలీం,యూత్ గ్రామ అధ్యక్షుడు అమీర్,గంగ పుత్ర సంగం అధ్యక్షుడు పల్లెల మురళి,మాజీ వార్డు మెంబర్లు కావలి నర్సింలు, బండారు రాములు, పల్లెల నర్సింలు,పరిగి శివ కుమార్, పరిగి విరేశ్, గావిండ్ల చిన్నయ్య,గావిండ్ల నర్సింలు, గావిండ్ల పెద్ద ఆంజయ్య, గావిండ్ల చిన్న ఆంజయ్య,గావిండ్ల వెంకటేష్, గావిండ్ల ప్రభాకర్,గావిండ్ల యాదయ్య, గావిండ్ల రమేష్, గిరామోని రామకృష్ణ, సత్యం,గిరామోని రాములు, గిరామోని చందు, గిరామోని శ్రీనివాస్, తోకలి కృష్ణయ్య, కావాలి సత్యయ్య,యండి ఖైఫ్,యండి సోయల్,యండి గిడ్డు,యండి ఉస్మాన్,క్రిష్ణ,మహిళలు,గావిండ్ల లక్ష్మమ్మ, గిరామోని రాములమ్మ, గావిండ్ల పార్వతమ్మ, గావిండ్ల సత్యమ్మ, మరియుదీ=ూ నాయకులు, నరేష్ గౌడ్,ఎదిరా నర్సింలు,రమేష్, గణేష్, ఖాబీర్ దాస్, మన్య నాయక్,మాదారం నర్సింలు,భాస్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్ గౌడ్,హరీష్, శ్రీనివాస్ రెడ్డి,పీర్జాపూర్ రమేష్ యాదవ్,నర్సింలు,వెంకట్ రెడ్డి,నవీన్ పటేల్,గాలిగూడ జగదీశ్,రాం రెడ్డి,చింటూ,నరేష్,శ్రీ రాములు యాదవ్,రెడ్యానాయక్,తిరుపతి యాదవ్, సురేష్, రాజు,రాంచంద్రచారి, గుట్టం పల్లి లింగని నర్సిములు, వీరచారీ, మనోహర్, సావాద యాదయ్య ,క్రిష్ణ,పండరయ్య,బో యశ్రీనివాస్, శేఖర్,రామస్వామి, గ్రామ పెద్దలు తదితరులు, పాల్గొన్నారు.

# బి ఎల్ ఎ టు బూతు లెవెల్ అసిస్టెంట్ బిజెపి మండల కార్యశాల



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 18:** రామన్నపేట పట్టణ కేంద్రంలో బి ఎల్ ఏ టు బూతు లెవెల్ అసిస్టెంట్ బిజెపి మండల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య మండల ఇంచార్జ్ కొరివి శంకర్ హాజరు కావడం జరిగింది వీరిరువురూ మాట్లాడుతూ వచ్చేవారం 25వ తారీకు కట్టంగూరు మండలంలో జరగబోయే బి ఎల్ ఎ టు నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది అదేవిధంగా నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఓటు వేయడం మహిళలని కించపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక విధానాలు కనబడుతున్నాయి మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయాలని సంకల్పంతో బిజెపి ప్రభుత్వం ముందుకు వెళుతుంటే దీనికి పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మహిళా లోకాన్ని అగౌరవపరిచే విధంగా వారు బిల్లుని వ్యతిరేకించడం మహిళలని చట్టసభల్లో తీసుకురావడం అనేది కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదు అనడానికి ఇది నిదర్శనం ఇలాంటి చర్యలని ముక్తకంఠంతోటి యావత్ మహిళా లోకం ఖండించాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య సీనియర్ నాయకులు దోగ్పర్తి సుభాష్ కట్ట యాదయ్య యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ గజ్జల రాము కార్యదర్శి బందెల సంజీవ కోశాధికారి గురుకు జ్యోతి బిజెపి నాయకులు శ్యామ్ సుందర్ రాపోలు రమేష్ రమేష్ బైరగోని రమేష్ శానగుండ మల్లికార్జున చారి రాపర్తి గణేష్ మేడి పరశురాం దావునూరి అజయ్ కురివి మల్లేశం ఆవుల సాయికుమార్ సురివి శేఖర్ పాల్గొన్నారు.

# హలో ఉద్యమకారుడా.. చలో తార్నాక..



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 18:** రామన్నపేట మండలం నుంచి సమావేశానికి బయలుదేరిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. నాయకులుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్కే చాంద్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి వెళ్లడం జరిగింది.అనంతరం ఎస్కే చాంద్ సార్ మాట్లాడుతూ1. ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము ఇవ్వాలి 2. 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలి3. నిజమైన ఉద్యమకారుల గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి4. 50 లక్షల రూపాయల మెడికల్ సౌకర్యం కల్పించాలి.5. ఉద్యమంలో పోరాటం చేసి చనిపోయిన వారి కుటుంబాలను గుర్తించి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్. మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇమామ్ (బోగారం మాజీ ఉపసర్పంచ్). ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి. ఉద్యమ నాయకులు మందడి రవీందర్ రెడ్డి. మాజీ మండల ఉపాధ్యక్షులు మద్ద గల నరసింహ ఉద్యమ నాయకులు కొండ మల్లేష్ కైరం కొండ సంతోష్ వంగాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# పసి హృదయాల పెద్ద మనసు.. స్నేహితురాలి కుటుంబానికి విద్యార్థుల ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 18:**మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాల బిబినగర్ లో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థులలో కనిపించిన మానవత్వం అందరినీ కదిలించింది. ఇటీవల తమతో కలిసి చదువుకున్న విద్యార్థినీ మునిపంపుల గ్రామానికి చెందిన మెడి లాస్య మరణించిన విషాద సంఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.పరీక్షలు పూర్తయ్యిన అనంతరం ఆ విద్యార్థినితో చదువుకున్న సహ బాలికా విద్యార్థులు అందరూ కలిసి ఆమె ఇంటికి వెళ్లి వల్ల అమ్మ నన్నలను కుటుంబ సభ్యులను పరామర్శించారు.అంతేకాకుండా తమవంతుగా కొంత ఆర్థిక సహాయం సేకరించి ఆ విద్యార్థిని కుటుంబానికి అందజేశారు. చిన్న వయసులోనే ఇంతటి సహానుభూతి, మానవత్వం చూపిన ఈ విద్యార్థుల చర్యను గ్రామస్థులు ప్రశంసించారు.విద్యార్థుల ఈ ఉదార మనసు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యకమంలో సుక్క వరలక్ష్మి , మేఘన, రేణు శ్రీ, బవ్య శ్రీ, ఇందు సహారా , అక్షయ, లక్ష్మీ ప్రసన్న, కీర్తి తులసి, శ్రీజ, బావన , యువదీప్తి, వింద్య, ప్రవళిక , తులసి, శరణ్య, దివ్య, నిహారిక, సమీరా, శివాని మరియు తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పిట్టకాల బోర్డు గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య నాయక్ ప్రారంభించారు. . ఈ సందర్భంగా సర్పంచ్ సూర్య మాట్లాడుతూ వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు దాహార్తిని తీరుస్తుందని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాంబరాజు, ఉప సర్పంచ్ బాదావత్ రాము , బానోతు వీరన్న (చిన్న ) వార్డ్ సభ్యులు బానోత్ కిరణ్, ధర్మేందర్ నెహ్రూ బాదావత్ బిచ్చు , రాజు వెంకన్న, రత్నం,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "గ్రాడ్యుయేషన్ డే"

### "శిఖర స్కిల్ సెంటర్" సర్టిఫికెట్‌ల ప్రదానోత్సవం




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఓరుగల్లు యువత,మహిళలకు నైపుణ్యాలను పెంపొందించి,తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేయాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ 100 ఫీట్ రోడ్,జవహర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన "శిఖర స్కిల్ సెంటర్" లో టైలరింగ్,బ్యూటీషన్,మగ్గం విభాగాల్లో శిక్షణ పొందిన 260 మంది శిక్షార్థులకు సర్టిఫికెట్ లు ప్రధానం చేయడం కోసం హన్మకొండ హరిత హోటల్ లో "గ్రాడ్యుయేషన్ డే" ఘనంగా నిర్వహించి సర్టిఫికెట్‌ల ప్రదానోత్సవం చేశారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి,నీలిమ హాస్పిటల్ చైర్మన్ పల్లా నీలిమ,ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ రాకేష్ రెడ్డి,వరల్డ్ సైకిల్ ట్రావెలర్ రంజిత్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...డిగ్రీలు,పీజీలు, పీహెచ్ డీ ల కంటే ఈ రోజుల్లో ఏదైనా ఒక నైపుణ్యం ఉండటం అత్యంత ముఖ్యం అని అన్నారు.సమాజంలో కంప్యూటర్ ఇంజనీర్లు,సాఫ్ట్వేర్ ఉద్యోగులు దొరుకుతున్నారు కానీ, నైపుణ్యం గల వృత్తి పని వాళ్లు అంటే మెకానిక్ లు,ప్లంబర్,ఆర్కిటెక్ట్,ఎలెక్ట్రిషన్ లు లభించడం చాలా సమస్యగా మారిందన్నారు.ఆనంద్ మహీంద్రా వంటి వాళ్ళు తమ కంపెనీలో నైపుణ్యం గల మెకానిక్ దొరికితే బాగుండు అని వెతుకుతున్నారంటే సమాజంలో నైపుణ్యత,నాణ్యత కొరత ఎంత ఉందో తెలుసుకోవచ్చన్నారు.అందుకే,విద్యనభ్యసిస్తూనే ఏదైనా ఒక వృత్తి పనిలో నైపుణ్యం సాధిస్తే తమ కాళ్ళమీద తాము నిలబడితే తర్వాత ఏం చెయ్యాలనే ప్రశ్న ఉత్పన్నం కాకుండా ఉంటుందన్నారు.వరంగల్ లాంటి మహా నగరంలో చుట్టుపక్కల యువతను,మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి,తమ కాళ్ళమీద తాము నిలబడేలా చేయడానికి కృషి చేస్తున్న ఇండస్ ఫౌండేషన్,ఏనుగుల రాకేష్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు.యువ నాయకుడు,సమాజం పట్ల సంపూర్ణమైన అవగాహన ఉన్న ఉన్నత విద్యావంతుడు కాబట్టి ఏనుగుల రాకేష్ రెడ్డి ఇలాంటి పనులు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు.ఇండస్ ఫౌండేషన్ ఛైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ...ఒక ఇంట్లో ఒక మహిళ సాధికారత సాధిస్తే మొత్తం ఆ కుటుంబమే వృద్ధిలోకి వస్తుందని అలా ప్రతీ ఇంట్లో స్త్రీ తన కాళ్ళమీద తాను నిలబడితే మొత్తం సమాజమే వికసిస్తుందన్నారు.ప్రజా జీవితంలో ప్రజల మధ్యకెళ్లినప్పుడు మా అబ్బాయికి/ అమ్మాయికి ఉద్యోగం ఇప్పించండి తరుచు అడుగుతుంటారు.వరంగల్ నగరంలో వివిధ కాలనీల్లో ఉన్న మహిళలు తమకు ఉపాధి కావాలని అనేకమార్లు అభ్యర్థించడం జరిగింది.మెగా జాబ్ మేళాలకు నిర్వహించినప్పటికీ,అందరికి ఉద్యోగాలు ఇప్పించడం సాధ్యం కాదు.కాబట్టి,వాళ్ళలోపల నైపుణ్యాన్ని పెంచడం కోసం శిఖర స్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,తొలి విడతగా టైలరింగ్,బ్యూటీషన్,మగ్గం మూడింటిలో శిక్షణ ప్రారంభించగా ఓరుగల్లు నలుమూలల నుండి విచ్చేసి అద్భుతంగా దీన్ని సద్వినియోగం చేసుకున్నారు అని తెలిపారు.డిగ్రీలు,పీజీలు చేసినా ఏం చేయాలో తెలియని ఈ రోజుల్లో శిఖర ద్వారా శిక్షణ రక్షణ పొందటం తో పాటు ఉపాధి అవకాశాలు కూడా పొందటం సంతోషంగా ఉందన్నారు.కాబట్టి,ఉచితంగా శిక్షణ ఇస్తున్న మా ఈ శిఖర స్కిల్ సెంటర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.నీలిమా హాస్పిటల్స్ ఛైర్మన్ పల్ల నీలిమ మాట్లాడుతూ...మహిళలను అన్ని రంగాల్లో రాణిస్తున్న వేల వంటింటికే పరిమితం కాకుండా కుటుంబాన్ని పోషించేలా రాణించాలని శిఖర స్కిల్ సెంటర్ ఏనుగుల రాకేష్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం అద్వితీయం అని అన్నారు.మహిళలు అనుకుంటే సాధించనిదంటూ ఏమీ ఉండదు కాబట్టి, వాళ్లలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసే ఇలాంటి వేడుకలకు రావడం సంతోషంగా ఉందన్నారు.శిఖర స్కిల్ సెంటర్ లో శిక్షణ పొందిన ప్రతీ ఒక్కరికి,వారి మొత్తం కుటుంబానికి మా నీలిమా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందిస్తానని తెలిపారు.ఇది మీకు ఎదగాలని ఉన్న తపనను చూసి నా తరుపున ఇస్తున్న ఒక చిరు కానుక ఓరుగల్లు మహిళలను రాణి రుద్రమ స్వరూపాలుగా తీర్చి దిద్దుతున్న శిఖర స్కిల్ సెంటర్ వారికి ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.వరల్డ్ సైకిల్ ట్రావెలర్కాకతీయ పురస్కార్ అవార్డు గ్రహీత రంజిత్ ఆన్ వీల్స్ మాట్లాడుతూ...కరోనా తర్వాత 4 ఏళ్లలో 20 దేశాలు సైకిల్ మీద తిరిగిన నాకు సమాజం పట్ల కొంత అవగాహన ఉంది. ఇంతమంది మహిళలు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి ఇలా ఒక చోట గ్రాడ్యుయేషన్ డే చేసుకోవడం నిజంగా చూడటానికి అద్భుతంగా ఉంది.బలమైన సంకల్పం, ఆత్మ విశ్వాసం, నిర్దిష్టమైన లక్ష్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని నేను ప్రపంచ సైకిల్ ప్రయాణం మొదలు పెట్టిన కొన్ని రోజులకే బోధ పడింది.ఏదైనా సాధించాలన్నప్పుడు ఆత్మ విశ్వాసం తో అడుగు ముందుకు వేయాలని, మహిళలను సమాజంలో ప్రస్తుతం అనేక రకాలుగా వివక్ష ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ఇలాంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం నిజంగా గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శిఖర స్కిల్ సెంటర్ కోఆర్డినేట్ గువ్వ రాజేష్,కో కోఆర్డినేటర్ కార్తీక్ రెడ్డి, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి ఏషబోయిన పురుషోత్తం,కార్పొరేటర్ రవి నాయక్,సర్పంచ్ లు కృష్ణ మూర్తి,గడ్డం రఘు వంశీ,భూపతి,కాకతీయ యూనివర్సిటీ బి ఆర్ ఎస్ వి విద్యార్థి నాయకులు జెట్టి రాజేందర్,కనుకటి ప్రశాంత్,పిన్నింటి విజయ్,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## విపత్తు సమయంలో సురక్షితంగా చర్యలు..

- రాయికల్ ప్రాథమిక పాఠశాలలో మాక్ డ్రిల్
- విద్యార్థులకు గ్యాస్ సిలిండర్, అగ్ని ప్రమాదాలపై అవగాహన



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** వాస్తవ విపత్తు సమయంలో భయాందోళనలకు గురికాకుండా, సురక్షితంగా బయటపడటానికి సిద్ధం చేయడమే మాక్ డ్రిల్ కార్యక్రమమని సిఐఎస్ఎఫ్ అధికారులు తెలిపారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం రాయికల్ ప్రాథమిక పాఠశాలలో.. సిఐఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ దిలీప్ సోనావానే మరియు ఎస్ఐ వైబిబి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్యాస్ సిలిండర్ మరియు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా వారి సిబ్బందితో ఒక మార్క్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శారద.. మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## నెక్కొండ వారాంతపు సంత అభివృద్ధి పనులు ప్రారంభించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామ పంచాయతీ వారాంతపు సంత లో జంగిల్ కటింగ్, అంతర్గత రోడ్లు మరియు గ్రౌండ్ లెవెలింగ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి సమస్యల వలయంలో చిక్కుకున్న సంతను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం తో పాటు మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ , కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరు సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లా రగోతంరెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, గ్రామ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు మహమ్మద్ అమీర్, యాట శ్రావని వినీత్, భూక్య రవి, చల్ల విష్ణు, దేవన బోయిన విజేందర్, కందిక ఉమా వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ బోమ్మర బోయిన రమేష్ యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు పోరండ్ల శ్రీనివాస్, నాదెండ్ల ప్రసాద్ ,పాష తదితరులు పాల్గొన్నారు..

## నూతన హ్యాండ్ బోరింగ్ ఏర్పాటు చేసి ప్రారంభం చేసిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్

- రామాలయం చైర్మన్ సుధాకర్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో ని గుండ్రపల్లి రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక ఉన్న స్మశానవాటిక లో ప్రజలు ఇబ్బంది పడుతుండగా పాత బోర్ లో కొత్తగా హ్యాండ్ బోర్ ఏర్పాటు చేసి ప్రారంభం చేసివ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ పంచాయతీ సెక్రటరీ దయ్యాలా సదానందం, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కందిక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి గాయాలు



**తొలి అక్షరం/దంతాలపల్లి ఏప్రిల్ 18:** చికటయపాలెం క్రాస్ రోడ్డు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్టల లక్ష్మణ్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి తొర్రూర్ నుంచి పడమటి గూడెం వెళ్తుండగా బైక్ అదుపుతప్పి పడిపోవడంతో తలకు చేతులకు దెబ్బలు తగిలాయి దంతాలపల్లి 108 సిబ్బంది నరేష్ సంతోష్ వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించి బాధ్యతని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం అందించారు

## మండల కేంద్రంలో మాంటిస్సోరి హైస్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

- పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరి హై స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుంచి 6వ, తరగతి వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, పాఠశాల ఆవరణలో వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. చిన్నారులు తమ ఇళ్ల నుంచి తెచ్చిన వంటకాలను పరస్పరం పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పంచుకునే భావన, మంచి అలవాట్లు మరియు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమ అధ్యక్షులు ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్‌ల ద్వారా విద్యార్థుల్లో సామాజిక విలువలు, సహకార భావం పెంపొందుతాయని అన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి విద్యార్థులకు పరిశుభ్రతపై దిశా నిర్దేశం చేశారు. ఆహారం తయారు చేసే ముందు, తినే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, శుభ్రమైన పాత్రలు ఉపయోగించాలని, ఆహారాన్ని కప్పి ఉంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను చెత్త బుట్టలో వేయాలని సూచించారు. ట్రెజరర్ డాక్టర్ ఆర్ ఆనందరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పుష్టికరమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భగవాన్ తండాకు మెటల్ రోడ్డును ప్రారంభించిన పిట్ట కాల్ బోడు తండా సర్పంచ్ బాదావత్ సూర్య నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పిట్టకాల బోర్డు తండా గ్రామపంచాయతీ భగవాన్ తండా లో మెటల్ రోడ్డు ప్రారంభించిన పిట్టకల్ బోడు తండా గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య నాయక్ ఈ సందర్భంగా సూర్య నాయక్ చేతుల మీదుగా భగవాన్ తండా మెటల్ రోడ్డు జెసిపి ఇరువైపులా చెట్లు ముల్ల కంపలు తొలగించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి సాంబరాజు,ఉప సర్పంచ్ బాదావత్తు రాము,వార్డ్ మెంబర్ భానోత్ సత్య,కిరణ్ ధర్మేందర్. పెద్ద యాకు,కుమార్ తండవాసులు పాల్గొన్నారు.

## రైతు వేదిక వద్ద పరిశీలన.. శరవాణిలో కలెక్టర్‌తో మాలోత్ కవిత


### చెట్లముప్పారం క్లస్టర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు డిమాండ్

### 2200 ఎకరాల పంటకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి



**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 17:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చెట్లముప్పారం గ్రామంలోని రైతు వేదిక వద్ద ప్రత్యక్షంగా పరిశీలన చేసిన మాజీ ఎంపీ, బాసర జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత రైతుల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకున్నారు. అనంతరం అక్కడి నుంచే జిల్లా కలెక్టర్‌తో శరవాణి (ఫోన్) ద్వారా మాట్లాడి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. చెట్లముప్పారం క్లస్టర్ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 2200 ఎకరాల్లో పండించిన మొక్కజొన్న పంటను తక్షణం కొనుగోలు చేయాలని ఆమె స్పష్టం చేశారు. రైతుల సౌకర్యార్థం స్థానికంగా కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు పండించిన పంటకు న్యాయమైన ధర కల్పించడంతో పాటు అవసరమైన సదుపాయాలు అందించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలియడంతో రైతుల్లో ఆశాభావం వ్యక్తమైంది.

# ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా కాళోజీ కళాక్షేత్రంలో పేరిణి శివతాండవ










**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ నగరానికి ఉన్న ఘనమైన చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు అన్నారు.ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా),కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,కేఆర్ నాగరాజు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు బీవీ పాపారావు,బీపీ ఆచార్య,ప్రొఫెసర్ పాండురంగారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,వరంగల్ జిల్లా చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో పాండురంగారావు,పాపారావుల వంటి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు.కాకతీయ సామ్రాజ్యానికి కేంద్రంగా నిలిచిన వరంగల్ చరిత్రను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్ తరాలకు ఈ కళా సంపదను అందించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ, వరంగల్ సాంస్కృతిక నగరంగా పేరుగాంచిందని తెలిపారు.వరంగల్ కోట,రామప్ప దేవాలయం,వేయి స్తంభాల గుడి,లక్నవరం వంటి అనేక చారిత్రక ప్రదేశాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయని అన్నారు.ఈ వారసత్వ సంపదను కాపాడి,యువతకు పరిచయం చేయడం అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారసత్వ పరిరక్షణకు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారువర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, వరంగల్ అంటేనే కాకతీయ సామ్రాజ్యానికి నిలయం అని అన్నారు.కవులు,కళాకారులు,శిల్ప సంపదకు పుట్టినిల్లు అయిన ఈ ప్రాంత వారసత్వాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.రామప్ప ఆలయాన్ని యునెస్కో గుర్తించడం గర్వకారణమని,ఇందులో పలు ప్రముఖుల కృషి ఉందన్నారు.వరంగల్ వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిమాట్లాడుతూ మాట్లాడుతూ వరంగల్ చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించేందుకు కుడా నిరంతరం కృషి చేస్తోందన్నారు.భద్రకాళి,వేయి స్తంభాల గుడి,ఐనవోలు దేవాలయాల పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని తెలిపారు.ప్రతి నెల మూడో శనివారం హెరిటేజ్‌కు సంబంధించిన ప్రత్యేక నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. **ఆద్యంతం ఆకట్టుకున్న పేరిణి శివతాండవం** ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన పెరిణి శివ తాండవం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రదర్శించిన పేరిణి శివతాండవం ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది.గజ్జెల రంజిత్ బృందం ఉత్సాహభరితంగా ప్రదర్శించిన శివుని ఉగ్ర తాండవ రూపాన్ని ప్రతిబింబించే ఈ నృత్యం శౌర్యం,ఉత్సాహం,ఆధ్యాత్మికతను అద్భుతంగా మేళవించింది. నర్తకులు ప్రతి అడుగు,ప్రతి తాళంలో శివుని శక్తిని సజీవంగా ఆవిష్కరించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.డప్పుల మోత,ఘంటాల నినాదాల మధ్య వేగవంతమైన కాళ్ల కదలికలు, దృఢమైన భంగిమలు వేదికను ఉత్సాహభరితంగా మార్చాయి.శరీర భాష,భావప్రకటనలు,క్రమబద్ధమైన అడుగులు కలిసి పెరిణి నృత్యానికి ప్రత్యేకమైన ఉజ్వలతను తీసుకొచ్చాయి.యోధుల ఆత్మస్థైర్యాన్ని ప్రతిబింబించే ఈ ప్రదర్శన ప్రేక్షకుల్లో జోష్ నింపుతూ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది.నృత్యం అనంతరం కళాకారులను ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ,కలెక్టర్లు శాలువాలతో ఘనంగా సత్కరించారు.కుడా సీపీఓ అజిత్ రెడ్డి,ఈఈ భీమ్ రావు,జిల్లా అధికారులు,కళాభిమానులు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# హమాలీ యూనియన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేత




**తొలిఅక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 18 :**నర్సింహులపేట మండలంలోని నర్సింహాపురం బంజర గ్రామానికిచెందిన బయ్యా పెద్ద సైదులు ఇటీవల మరణించగా, ఆయన కుటుంబానికి స్థానిక హమాలీ యూనియన్ సభ్యులు అండగా నిలిచారు. నిరుపేద స్థితిలో ఉన్న సైదులు కుటుంబానికి సహా యం చేయాలనే ఉద్దేశంతో హమాలీ సభ్యులు కలిసి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ సభ్యులు నాగేశ్వరరావు, పాపారావు, అశోక్, వీరన్న, మహేష్, సందీప్, పుల్లయ్య, సాలయ్య, రాజు, నాగన్న, ఉప్పలయ్య, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

# అగ్గలయ్య గుట్టను సందర్శించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హనుమకొండలోని ప్రముఖ చారిత్రక ప్రదేశమైన అగ్గలయ్య గుట్టను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మన పూర్వీకుల ప్రతిభను ప్రతిబింబించే వారసత్వ సంపదలను సంరక్షించడం మాత్రమే కాకుండా,వాటిని భవిష్యత్ తరాలకు అందించడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా అగ్గలయ్య గుట్టకు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం,కెసిఆర్ నాయకత్వంలో సుమారు రూ. 1.5 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు.వందల ఏళ్ల నాటి జైన విగ్రహాలు కలిగిన ఈ గుట్ట గతంలో నిర్లక్ష్యానికి గురై ఉండగా, ప్రస్తుతం ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోవడం ఆనందదాయకమని అన్నారు.అగ్గలయ్య పశ్చిమ చాళుక్యులు,కల్యాణి చాళుక్యుల కాలంలో సేవలందించిన ప్రాచీన వైద్య నిపుణుడిగా చరిత్రలో ప్రత్యేక స్థానం పొందిన వ్యక్తి అని తెలిపారు.ఆయన చేసిన వైద్య సేవలు,పరిశోధనలు మన ప్రాంత చరిత్రలో విశిష్టమైనవి అని పేర్కొన్నారు.అగ్గలయ్య పేరును మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడం లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అగ్గలయ్య గుట్ట అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని వివరించారు.జైన సంప్రదాయానికి చెందిన జినాలయాలు,విద్యా కేంద్రాలు,వైద్య సేవల కేంద్రంగా ఈ ప్రాంతం ఒకప్పుడు వెలుగొందిందని గుర్తుచేశారు.పునరుద్ధరణ పనుల అనంతరం అగ్గలయ్య గుట్ట తెలంగాణలో అతిపెద్ద జైన వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రదేశం వరంగల్ యొక్క వెయ్యి సంవత్సరాల చారిత్రక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.ఇలాంటి చారిత్రక ప్రదేశాలను గుర్తించి, వాటిని తరతరాల పాటు నిలుపుకునే విధంగా అభివృద్ధి చేయడం అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. వారసత్వంగా సంపద పరిరక్షణ కోసం కృషి చేస్తున్న టార్చ్ సంస్థ ప్రతినిధులు అరవింద్ ఆర్య,ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధులు శ్యామ్ సుందర్,నాగేశ్వర్ రావు,సేవా టూరిజం కన్వీనర్







కుసుమ సూర్య కిరణ్ లను సన్మానించారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి: వేముల మారయ్య
- తార్నాకలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్18:** తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రముఖ ఉద్యమకారుడు, కార్మిక నాయకుడు వేముల మారయ్య డిమాండ్ చేశారు.తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వేముల మారయ్య మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం విస్మరించకూడదని అన్నారు.ముఖ్యంగా ఉద్యమకారులకు గౌరవ వేతనాలు, అమరుల కుటుంబాలకు ప్రత్యేక ప్యాకేజీలు, ఉద్యమంలో గాయపడిన వారికి తగిన పరిహారం అందించాలని కోరారు. అలాగే అర్హులైన ఉద్యమకారుల పిల్లలకు విద్యా, వైద్య సదుపాయాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఉద్యమకారులకు తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని, పెన్షన్ సౌకర్యం మరియు నివాస స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇచ్చిన మాట తప్పితే ఉద్యమకారులంతా మళ్లీ ఏకమై పోరాటం చేయాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు,రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఉద్యమకారులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీటి సంరక్షణ అందరి బాధ్యత






- ప్రతీ నీటి బొట్టుని సంరక్షించుకుందాం
- జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి
- ఘనంగా 'జలధార - జలహారతి' ర్యాలీ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్18:** నీరు కేవలం జీవనాధారం మాత్రమే కాదని, అది ప్రాణాధారమని ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను ఒక బాధ్యతగా స్వీకరించాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పిలుపునిచ్చారు.శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'లో భాగంగా'జలధార - జలహారతి' థీమ్‌తో శ్రీనివాసరావుతోటలో ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు.అంతకుముందు సచివాలయ సిబ్బంది, శానిటరీ వర్కర్లు,విద్యార్థులతో కలిసి అచ్చయ్యాడాబా నుంచి శ్రీనివాసరావుతోట 9వ లైన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభా,పారిశ్రామిక అవసరాల దృష్ట్యా నీటి వినియోగం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి కలగకుండా ఉండాలంటే ప్రభుత్వం చేపట్టిన నీటి సంరక్షణ చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నీటి వృధాను అరికట్టాలని ఆయన సూచించారు.బీజేపీ సీనియర్ నాయకులు అప్పిశెట్టి రంగా,డివిజన్ టీడీపీ అధ్యక్షులు చింతకాయల సాయి,బియ్యం శ్రీను,నోడల్ ఆఫీసర్ సతీష్ పాల్గొన్నారు.వీరితో పాటు సచివాలయ సిబ్బంది రాజశేఖర్, మల్లేశ్వరి, సాంబశివరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ పాపారావు,సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వ అండ: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 18:** తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గానికి మంజూరైన ఉచిత మోటార్ సైకిల్ ను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ల రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్వ ముత్తినేని వీరయ్య ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, కౌన్సిలర్లు పెంటయ్య, దిలీప్, బచ్చలి నరేష్, కొప్పినూరి ప్రవీణ్,రాజు నాయక్ ముబారక్ సాధిక్, విగ్నేష్ రెడ్డి మన్నె రవి ముదిరాజ్ కుమారస్వామి గౌడ్, చందు, జంగా నరసింహులు అశోక్ చందు నాయక్, మాధవలు యాదవ తదితరులు పాల్గొనారు.



# 'హాయ్ నాన్న' దర్శకుడితో విజయ్ దేవరకొండ కొత్త సినిమా..

## గ్లోబల్ టీమ్‌తో భారీ యాక్షన్ అడ్వెంచర్!

విజయ్ దేవరకొండ తన అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. తన తర్వాతి సినిమాను అధికారికంగా ప్రకటించారు. యువ దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ విషయాన్ని విజయ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడిస్తూ, ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. ప్రపంచస్థాయి సాంకేతిక నిపుణులతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకోనుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.




ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ తన పోస్టులో... "నా తర్వాతి చిత్రం చఎణ×ూప్త్రశీబతీఎబజ. ఈ భయపెట్టే సినిమాను రూపొందించే ధైర్యమైన బాధ్యతను తీసుకున్న బృందాన్ని పరిచయం చేస్తున్నాను. శౌర్యువ్ అద్భుతమైన ఆలోచనలకు, హృదయానికి తగ్గట్టుగా ఈ గ్లోబల్ టీమ్‌తో పనిచేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. గర్జించండి మిత్రులారా. నా సర్వస్వాన్ని దీనికి ధారపోస్తాను" అంటూ అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ఆయన పంచుకున్న పోస్టర్‌లో, నాలుగు కుక్కలను తీసుకుని నడుస్తుండగా, ఆయన వెనుక సాంకేతిక బృందం ఆయుధాలు పట్టుకుని కనిపించడం ఆసక్తి రేపుతోంది. ఈ చిత్రానికి ప్రపంచస్థాయి సాంకేతిక బృందం పనిచేస్తుండటం విశేషం. ప్రపంచంలోని అత్యుత్తమ సినిమాటోగ్రాఫర్లలో ఒకరైన అలెజాండ్రో మార్టినెజ్ కెమెరామెన్‌గా వ్యవహరించనున్నారు. మలయాళంలో 'హృదయం' చిత్రంతో సంచలనాలు సృష్టించిన హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. ఇక 'గాడ్స్ ఆఫ్ ఈజిప్ట్', 'బ్యాట్మన్ ఫరెవర్' వంటి హాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన ప్రముఖ విజువల్ ఎఫెక్ట్స్ డైరెక్టర్ ఎరిక్ డర్స్ట్ వీఎఫ్ఎక్స్ బాధ్యతలు చూసుకోనున్నారు. ప్రవీణ్ ఆంటోనీ ఎడిటర్‌గా, సురేష్ సెల్వరాజన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేయనున్నారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించనుంది. "ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథపై క్యూరియాసిటీని పెంచుతోంది. ఇదిలా ఉంటే... విజయ్ దేవరకొండ పోస్టుపై నటి మృణాల్ ఠాకూర్ "లెట్స్ గో" అని కామెంట్ చేశారు. దీంతో ఈ సినిమాలో హీరోయిన్‌గా ఆమెనే నటిస్తున్నారా? అనే ఊహాగానాలు మొదలయ్యాయి. మొత్తం మీద ఈ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

# 'మైసా' కోసం రష్మిక కఠోర శ్రమ..

## బ్యాంకాక్‌లో స్పెషల్ ట్రైనింగ్!



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ సినిమాలోని పాత్ర కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా స్టంట్స్, మార్షల్ ఆర్ట్స్‌లో కఠోర శిక్షణ తీసుకుంటున్నారని చిత్ర యూనిట్ వర్గాలు వెల్లడించాయి. రోజుకు దాదాపు 8 గంటల పాటు అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో ఈ ట్రైనింగ్ కొనసాగుతోంది. రవీంద్ర పుల్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రష్మిక ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు, భావోద్వేగాలను కూడా పండించాల్సిన పాత్ర ఇది. కథ విని ఎంతగానో ప్రభావితమైన రష్మిక, ఈ పాత్రకు పూర్తి న్యాయం చేసేందుకు శారీరకంగా, మానసికంగా సిద్ధమవుతున్నారు. ఇటీవల దర్శకుడు రవీంద్ర.. రష్మిక శిక్షణ ఫోటోలను పంచుకుంటూ, ఆమె పాత్రను "గాయాలతో రాసిన యుద్ధంలో ఒక ఆయుధం" అని అభివర్ణించారు. త్వరలోనే కేరళలో 16 రోజుల పాటు కీలకమైన యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్ కోసమే రష్మిక బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. హ్యాండ్-టు-హ్యాండ్ ఫైట్స్, అధునాతన స్టంట్ టెక్నిక్స్ వంటివి నేర్చుకుంటున్నారు. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ ఈ చిత్రానికి స్టంట్స్ పర్యవేక్షిస్తున్నారు. రష్మికతో పాటు ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రేయాస్ పి కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ సినిమా భారతీయ సినిమాలో మహిళా ప్రధాన యాక్షన్ చిత్రాలకు కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# మే విరామంలో వారణాసి!

సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా -వారణాసి- చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. షూటింగ్ మొదలైన నాటి నుంచి రాజమౌళి అండ్ కో నిర్విరామంగా పని చేస్తోంది. మధ్యలో చిన్న చిన్న విరామాలు తప్ప చిత్రీకరణకు లాంగ్ బ్రేక్ ఇంతవరకూ ఇవ్వలేదు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఓ భారీ సెట్ లో ఓ పాట చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం నిర్మాతలు భారీగా ఖర్చు చేసి సెట్‌ను నిర్మించినట్లు తెలుస్తోంది. రాజమౌళి మార్క్ గ్రాండియర్ సాంగ్‌లో కనిపిస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ ప్రత్యేక గీతానికి ప్రముఖ కొరియోగ్రాఫర్స్ బాస్కో-మార్టిన్ నేతృత్వం వహిస్తున్నారు సౌత్ సినిమాల్లో తనదైన శైలిలో స్టెప్పులు సమకూర్చే బాస్కో ఈ పాటను ఎంతో వినూత్నంగా డిజైన్ చేస్తున్నట్లు సమాచారం. నటీనటుల ఎనర్జీ - బాస్కో కొరియోగ్రఫీ పాటను సినిమాకే హైలైట్‌గా మారుస్తుందని టాక్. హైదరాబాద్ షెడ్యూల్ ముగిసిన తర్వాత చిత్ర బృందం మే నెలలో షూటింగ్‌కు లాంగ్ బ్రేక్ ఇవ్వాలని నిర్ణయిం చుకుందని తెలిసింది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం సహా సాంకేతిక నిపుణులకు కొంత విశ్రాంతి అవస రమని భావించిన జక్కన్న సమ్మర్ బ్రేక్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విరామ సమయంలో రాజమౌళి తదుపరి షెడ్యూల్ ప్లానింగ్ , గ్రాఫిక్స్ పనులపై దృష్టి సారించే అవకాశం ఉంది. మే విరామం తర్వాత తిరిగి తదుపరి షెడ్యూల్ జూన్‌లో ప్రారంభం కానుంది. జూన్ నుండి చిత్ర యూనిట్ మళ్ళీ పూర్తి స్థాయిలో షూటింగ్‌లో నిమగ్నం అవుతుంది. అప్పటికి వాతావరణం కూడా అనుకూలంగా ఉంటుంది ఇకాబట్టి కీలకమైన అవుట్‌డోర్ సీన్లను చిత్రీకరించేందుకు దర్శకుడు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ లాంగ్ షెడ్యూల్‌తో సినిమాలోని ప్రధాన భాగాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలు స్తోంది. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కూడా తగ్గు ముఖం పట్టడంతో? విదేశాల్లో షూట్ చేయాల్సిన సన్నివేశాలకు సంబంధించి కూడా రాజమౌళి అండ్ కో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. సినిమాలో విదేశీ షెడ్యూల్స్ అత్యంత కీలకమైనవి. నెలల తరబడి షూట్ చేయాల్సిన సన్నివేశాలు కాబట్టి ప్లానింగ్ కూడా అంతే పక్కాగా ఉండాలి. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక సిద్ధం చేయాలి. దీనికి సంబంధించి బ్యాకెండ్ లో మరో టీమ్ పని చేస్తుంది. భారీ బడ్జెట్ - భారీ తారాగణంతో రూపొందుతున్న చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజమౌళి గత చిత్రాల మాదిరిగానే -వారణాసి- కూడా ఇండియన్ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.



# భాగ్యశ్రీ బోర్సే..

## యూత్ పడి చస్తున్నారంటే!



గ్లామర్ ప్రపంచంలో కేవలం అందం మాత్రమే ఉంటే సరిపోదు.. ఆ అందానికి అభినయం తోడైనప్పుడే అసలైన గుర్తింపు లభిస్తుంది. ఈ సూత్రాన్ని అక్షరాలా నిజం చేస్తోంది యువ నటి భాగ్యశ్రీ బోర్సే. చారెడేసి కళ్లతో మంత్రముగ్ధులను చేసే చూపులతో మాయ చేయగల ప్రతిభ ఈ యువనటి సొంతం. కృత్రిమమైన హంగుల కంటే, క్యూట్‌గా, నేచురల్‌గా కనిపించే భాగ్యం శైలికి తెలుగు యువత ఫిదా అవుతోంది. అందుకే ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ భామ పేరే వినిపిస్తూ విపరీతమైన క్రేజ్‌ను సొంతం చేసుకుంటోంది. మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ రూపొందించిన-మిస్టర్ బచ్చన్- వంటి భారీ చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన భాగ్యశ్రీ తన మొదటి ప్రయత్నంలోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని సరసన నటించి తన అద్భుత నటనతో అలరించింది. ఆ సమయంలోనే వీరిద్దరి కెమిస్ట్రీ చూసి రామ్ సైతం ఈ బ్యూటీకి పడిపోయాడనే ప్రచారం జరుగుతోంది. వృత్తిపరంగా ఇద్దరూ తమ తమ దారుల్లో దూసుకుపోతున్నారు. వరుస అవకాశాలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఇండస్ట్రీలో ఏర్పరచుకుంటోంది. భాగ్యశ్రీ సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తుంటే తన రేంజ్ ఏంటో అర్థమవుతుంది. ఈ బ్యూటీ షేర్ చేసే ప్రతి పోస్ట్ నిమిషాల వ్యవధిలోనే వేల సంఖ్యలో లైకులు, కామెంట్లతో వైరల్ అవుతోంది. కేవలం ఫోటోలు మాత్రమే కాకుండా, తన డ్రెస్సింగ్ సెన్స్, మేకప్ శైలి కూడా నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. అతిగా కాకుండా చాలా నేచురల్‌గా ఉంటూనే ఎంతో ఆకర్షణీయంగా కనిపించే తీరు నేటి తరం హీరోయిన్లలో ఒక సోషల్ మీడియా క్వీన్ గా నిలబెట్టింది.

ప్రస్తుతం ఈ భామ అక్కినేని అఖిల్ సరసన నటిస్తున్న -లెనిన్- చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుండి విడుదలైన సింగిల్ సాంగ్‌లో భాగ్యశ్రీ తన అందచందాలతో అభిమానుల మతులు చెడగొడుతోంది. అందానికి మించి తన అద్భుతమైన ఆహార్యం, డ్యాన్సులతో హృదయాలను గిల్లుతోంది. అఖిల్ - భాగ్యశ్రీల జోడీ తెరపై ఎంతో ఫ్రెష్‌గా ఉండటంతో ఈ సినిమా తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలోని భాగ్యశ్రీ లుక్ చూసి టాలీవుడ్ మేకర్స్ మరోసారి అవకాశాలివ్వడం ఖాయమనే చర్చ సాగుతోంది.

భాగ్యశ్రీ గ్లామర్- టాలెంట్ చూస్తుంటే భవిష్యత్తులో టాలీవుడ్‌లో మరిన్ని భారీ ప్రాజెక్టులలో కనిపించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్, చరణ్ లాంటి పాన్ ఇండియా స్టార్ల సరసన మునుముందు నటించేందుకు ఆస్కారం ఉంది. కేవలం ఒక గ్లామర్ డాల్‌గా మాత్రమే కాకుండా.. వైవిధ్యమైన పాత్రలతో తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమవుతున్న ఈ నేచురల్ బ్యూటీ అగ్ర నటీమణుల జాబితాలో చేరుతుందనే ఫ్యాన్స్ ఊహిస్తున్నారు.

# సీఎం చంద్రబాబుకు పెళ్లి పత్రిక అందించిన బెల్లంకొండ శ్రీనివాస్

టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన వివాహానికి హాజరు కావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కుటుంబ సమేతంగా కలిసి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

కావ్యారెడ్డితో సాయి శ్రీనివాస్ వివాహం జరగనుంది. ఈనెల 29న తిరుమల పుణ్యక్షేత్రంలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య వీరి పెళ్లి వేడుక జరగనుంది. అనంతరం మే 1వ తేదీన హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాస్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేశ్, తల్లి, సోదరుడు గణేశ్‌తో కలిసి సీఎం చంద్రబాబును, మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు.. బెల్లంకొండ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'అల్లుడు శీను' చిత్రంతో హీరోగా అరంగేట్రం చేసిన సాయి శ్రీనివాస్, మాస్ యాక్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆయన 'హైందవ', 'టైసన్ నాయుడు' వంటి సినిమాలతో బిజీగా ఉన్నారు.

